మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 17 అక్టోబరు 2024 పేజీలు 8


# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

**- రెండేళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తా**
**- బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక**
**- మినీ ట్యాంక్ బండ్ గా నస్రుల్లాబాద్ చెరువు**

**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని, అసలైన అభివృద్ధి అంటే ఏమిటో రెండేళ్లలో చేసి చూపిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి టీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. తెలిపారు. జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ పెద్ద చెరువులోకి బుధవారం ఆయన మత్స్యశాఖ ఆధ్వర్యంలో 60 వేల చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లకాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో నియోజకవర్గానికి నిధులను తీసుకువస్తున్నామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక దౌర్జన్యాలు, నిర్బంధాలకు గురి అయ్యారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తాను బీఆర్ఎస్ నాయకుల విషయంలో సంయమనం పాటించాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరానని చెప్పారు. రెండేళ్ల పాటు పూర్తిగా నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెట్టి, తాను ఏ మేరకు అభివృద్ధి చేయగలనో చేసి చూపిస్తానని కార్యకర్తలకు చెప్పానన్నారు. ఇప్పటికే గడచిన 11 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి పథకాలను, నిధులను తాను నియోజకవర్గానికి తీసుకువచ్చానని, ముఖ్యంగా బీఆర్ఎస్ పాలనలో అధ్వాన్నంగా మారిన రోడ్లను అభివృద్ధి చేయడానికి గత పదేళ్ల కాలంలో ఎన్నడూ రానంత ఎక్కువగా నిధులను తీసుకువచ్చామని గుర్తు చేసారు. అయితే కొందరు బీఆర్ఎస్ నాయకులు తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అయితే అలాంటి పనులను ఇకపై సహించబోమని స్పష్టం చేసారు. అభివృద్ధికి అడ్డుపడేవారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తమ సహనాన్ని పరీక్షించవద్దని కోరారు. కాగా నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఉన్న 386 చిన్నా, పెద్దా చెరువులు, కుంటల్లోకి ఈ ఏడాది కూడా 24.72 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం వదుల నుందని చెప్పారు. నియోజకవర్గంలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు రెండు పెద్దవి కాగా ఈ ఏడాది వీటిలోకి 90 వేల చేప పిల్లలను వేయడం జరుగుతోందని తెలిపారు. పెద్ద చెరువుల్లో మాత్రం మూడు రకాలైన చేప పిల్లలను వదలడం జరుగుతుందని తెలిపారు. వీటిలో ఒక రకం చేపలు నీటి ఉపరితల పై భాగంలో ఎక్కువగా ఉంటూ సూర్యరశ్మిని గ్రహించి బతుకుతాయని, మరో రకం చేపలు ఎక్కువగా నీటి మధ్యలో ఉంటూ అక్కడ దొరికే మేతపై ఆధారపడి పెరుగుతాయని అన్నారు. ఇంకో రకం చేపలు నీటి అడుగు భాగాన ఉంటూ అక్కడ దొరినే నాచు మొక్కలు తింటూ పెరుగుతాయన్నారు. ఈ విధంగా మూడు రకాలైన చేపలు ఉండటం వల్ల అవి పరస్పరం హాని చేసుకోకుండా చెరువులో వృద్ధి చెందుతాయని వివరించారు. చిన్న చెరువులు, నీటి కుంటల్లో 23.82 లక్షల బంగారుతీగ రకానికి చెందిన చేప పిల్లలను వేయడం జరుగుతోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. గ్రామస్తులు ఈ చెరువులు, కుంటల్లోని చేపలను సంరక్షించుకోవాలని కోరారు. నస్రుల్లాబాద్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని, దీనికి ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులను తీసుకువస్తామని



అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. నస్రుల్లాబాద్ చెరువు కట్ట మరమ్మత్తులకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. నస్రుల్లాబాద్ కు 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందని, దాని నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించేపనిని త్వరగా పూర్తి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ప్రారంభించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తంగెళ్ల జ్యోతి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు రాధా రోహిణి, ఎమ్మార్వో బ్రహ్మం గౌడ్, ఎంపిడీఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్వహణకు
# అవసరమైన ఏర్పాట్లు చేయాలి

**- హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం నారాయణపేట మెడికల్ కళాశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాలలో కేవలం ఒక సంవత్సరం తరగతులు కావాల్సిన వసతులే కాకుండా ద్వితీయ సంవత్సర తరగతుల నిర్వహించేందుకు అవసరమైన వసతి సౌకర్యం సమకూర్చాలని ఆమె సూచించారు. బుధవారం నారాయణపేట మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తో కలిసి పరిశీలించారు. కళాశాల మీటింగ్ హల్ లో కళాశాల ప్రిన్సిపల్, టీజీ ఎమ్ ఐ డి సి అధికారులు, కళాశాల వైద్య నిపుణులతో ఆమె మెడికల్ కళాశాల నిర్వహణపై సమీక్షించారు. మెడికల్ కళాశాలలో

మిగతా 2లో

# రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

**- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



**మక్తల్ మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం పి ఎస్ ఎస్ కార్యక్రమంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా అడ్డుకొని రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఆ నాడు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, ఈ నాడు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వరి సన్న రకాలకు వరంగల్ రైతు డిక్లరేషన్ లో బాగంగా ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్ కు 500/- బొనస్ ను కూడా అందించనున్నాం అని అన్నారు. అధికారులు ఎలాంటి తప్పిదాలు జరగకుండా రైతులకు సరిపడ సంచులను అందించి, వారి అకౌంట్ లో త్వరగా డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సుంచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ కుమార్, కట్ట సురేష్ గుప్తా, బోయ రవికుమార్, గాయత్రి అనిల్, వల్లంపల్లి నర్సిములు, చెన్నయ్యగౌడ్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను
# వేగవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న లే - అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్.ఆర్.ఎస్.) దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను మున్సిపాలిటీల వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి మున్సిపల్ పరిధిలో రోజుకు కనీసం 15 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, చెరువులు, కుంటల పరిధిలో ఉన్న భూముల అంశాలను ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించు కావాలని అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా తగిన మార్గదర్శకాలను పాటిస్తూ, సమగ్ర సమన్వయంతో సంబంధిత శాఖ అధికారులు విచారణ నిర్వహించి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. చేపట్టిన పనులను ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. మున్సిపల్ వార్డులలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త ప్రతిరోజు సేకరించాలన్నారు. మున్సిపాలిటీలలో ఇంటి పన్ను సేకరణ నత్తనడకన సాగుతుందని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టాక్స్ కలెక్షన్ వంద శాతం పూర్తి చేయాలని ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ శాఖ ఏఈలు, రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త టీచర్లకు పాఠశాలల కేటాయింపు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** డీఎస్సీ 2024 లో ఉపాధ్యాయులుగా ఎంపికైన వివిధ క్యాడర్లకు సంబంధించిన అభ్యర్థులకు మంగళవారం రోజూ నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలింగ్ పర్యవేక్షించారు. అనంతరం కొత్త ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మెరిట్ ఆధారంగా కేటాయించిన స్కూళ్లలో విధుల్లో చేరేందుకు ఆర్డర్లను జిల్లా కలెక్టర్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా మొత్తం 234 పోస్టులకుగాను స్కూల్ అసిస్టెంట్, భాషా పండితులకు మాత్రమే రాత్రి 7 గంటల వరకు కౌన్సిలింగ్ నిర్వహించి ఆర్డర్లను జారీ చేశారు. రాత్రి 8 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సర్వీసెస్ మదన్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఆర్డీవో మధుమోహన్, జిల్లా సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు చోటివ్వద్దు

### -జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోళ్ళ ప్రారంభం**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గతంలో మాదిరిగా పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు తావు ఇవ్వవద్దని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అధికారులకు సూచించారు. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులు బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పత్తి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు. పత్తి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజు గౌడ్, డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

### మండల విద్యాధికారి పి మురళీ కృష్ణ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** డి యస్సీ 2024 ద్వారా నియమాకమైన నూతన ఉపాధ్యాయులు విధుల్లోకి చేరారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రము నందు 27 మంది ఉపాధ్యాయులు మండల విద్యాధికారి పి మురళీ కృష్ణ ఇచ్చిన ఉత్తర్వుల ద్వారా, తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, నూతన ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి విద్యాభివృద్ధి కి ప్రతీ ఒక్కరు తోడ్పడాలని సూచించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలోకి చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు, సి ఆర్పీ లు, ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వదు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండలం మున్ననూరు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య మేనకోడలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరై వదువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష్యులు అల్వాల్ రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ గౌస్ రబ్బానీ, నాయకులు మల్లికార్జున రెడ్డి, సాయిలు, బిర్లా మల్లయ్య, బంగారు, చిన్న నిరంజన్, జహీర్ , ఆదాం, పర్వతాలు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ను కలిసిన పాతూరు రమేష్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ముడా (మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ )నూతన చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ కమిటీ పాలమూర్ పట్టణ అధ్యక్షులు"శ్రీ లక్ష్మణ్ యాదవ్" ను బుధవారం 11వ వార్డు యువనాయకులు "రమేష్ బాబు"ఆధ్వర్యంలో వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముక్రం షా,లక్ష్మణ్,యాదయ్య,రాజు, చిన్నయ్య పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



మొదటి సంవత్సరం తరగతుల నిర్వాహనకు ఏమేమి వసతులు కావాలని, ఇప్పటివరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అనాటమీ, ఫిజియాలజీ,బయో కెమిస్ట్రీ విభాగాలకు సంబంధించి ఎలాంటి రిక్వైర్మెంట్స్ అవసరమని ఆయా విభాగాల వైద్య నిపుణులతో చర్చించారు. ఒకసారి కళాశాల తరగతులు ప్రారంభించిన తర్వాత మళ్లీ ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఆమె తెలిపారు. తరగతుల కు సరిపడా ఫర్నిచర్ వచ్చిందా? ఇంకా ఏమైనా అవసరం ఉంటే ఇండెంట్ పంపించాలని చెప్పారు. ప్రాక్టికల్స్ తరగతులను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రెండో సంవత్సరం తరగతుల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే మెడికల్ కళాశాల 3వ అంతస్తులో బ్లడ్ బ్యాంక్, డయాలసిస్, ఇతర ల్యాబ్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో వైద్యపరంగా పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆమె సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అధికారుల బృందంతో కలిసి ఆమె నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ని, చిన్నపిల్లల ఆస్పత్రిని పరిశీలించారు. చిన్నపిల్లల ఆసుపత్రిలో ని వార్డులను తిరిగి, అక్కడి వైద్య సదుపాయాలను చూశారు. చిన్నపిల్లలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మెయిల్ ఫిమేల్ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులు, చిన్నపిల్లల తల్లులతో మాట్లాడి ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని? అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకోవాలని ఆమె సూచించారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ఆరోగ్య మహిళ, ఐసీటీసీ విభాగాలకు వెళ్లి రోజుకు ఎంతమంది వస్తున్నారని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో ఏ ఏ మందుల కొరత ఉందని తెలుసుకున్న ఆమె వాటి ఇండెంట్ ను పంపించాలని ఆదేశించారు. ఆస్పత్రి లోని



మెటర్నటీ వార్డును, ఆవరణలోని పి.పి. యూనిట్ ను ఆమె పరిశీలించారు. చివరగా రాత్రి ఏడు గంటలకు ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారుల బృందంతో కలసి పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని ఎం సి హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎమ్ఐడిసి ఎం డీ హేమంత్ ఐఏఎస్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, అకాడమిక్ డి ఎం ఈ శివరాం ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రా%శీ%కిషన్, పాలమూరు మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్, టీజీ ఎమ్ ఐ డి సి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్, ఈ ఈ జైపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, వైద్య కళాశాల వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## అడ్డాకుల మండలంలో పర్యటించిన కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండలం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బుధవారం పర్యటించారు. మండలం లోని కన్మ నూరు గ్రామం లోసబ్ సెంటర్ మంజూరు చేసిన స్థలం పరిశీలించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. విద్యార్థులకు అర్థ మయ్యేలా ఉపాధ్యాయులు బాగా బోధించాలని సూచించారు.ఇంగ్లీష్,హిందీ సబ్జెక్ట్ లపై ప్రత్యేక శ్రద్ధ తో విద్యార్థులకు బోధించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రం ను తనిఖీ చేసి పిల్లలకు మంచి పోషకాహారం అందించాలని అన్నారు. అనంతరం అడ్డా కుల మండలం ఎం.పి.డి. ఓ కార్యాలయం ను సందర్శించారు.ఎల్.అర్.ఎస్. దరఖాస్తులు ప్రక్రియ పరిశీలన పై సమీక్షించారు.మండలం లోని అర్. ఐ.ఇరిగేషన్ ఏ.ఈ.,పంచాయతీ కార్యదర్శి లు దరఖాస్తులు త్వరగా పరిశీలన చేసి పూర్తి చేయాలని ఆదేశించారు.తర్వాత పి.హెచ్.సి. ని తనిఖీ చేశారు.పి.హెచ్.సి.లో డాక్టర్ లు,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మంచి వైద్య సేవలు అందించాలని,స్టాప్ నర్స్ రాత్రి సమయం లో కూడా అందుబాటు లో విధుల్లో ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట తహశీల్దార్ మదన్ మోహన్ గౌడ్,ఎం.పి.డి. ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. - కలెక్టర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 6, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 14, దివ్యాం గులు ఒకరు మొత్తం 21 మందికి పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు.సమావేశం లో పరిశ్రమల శాఖ జి.ఎం. శ్రీలక్ష్మి,, గనుల శాఖ ఏ.డి.సంజయ్ కుమార్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి ,సహాయ కార్మిక శాఖ కమిషనర్ స్వామి,ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దళారుల చేతుల్లో మోసపోవద్దు

### - ముందస్తుగానే వరి కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేస్తాం - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యంలో చివరి గింజ వరకూ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ లో బుధవారం ఐకేపీకి చెందిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ వరి పండించే రైతులు మధ్యదళారుల చేతుల్లో మోసపోయి తక్కువ ధరలకే తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోకూడదనే లక్ష్యంతో మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని చెప్పారు. ఈ ఏడాది సన్న వడ్లు క్వింటాల్ కు రూ.2320 లతోపాటుగా రూ.500 బోనస్ కూడా ఇస్తోందని చెప్పారు. దొడ్డు వడ్లు రూ.2300 ధర చెల్లిస్తోందని తెలిపారు. గత ఏడాదిలో జడ్చర్ల నియోజకవర్గంలోని జడ్చర్ల, నవాబుపేట, బాలానగర్, రాజాపూర్, మిడ్జిల్, ఉర్కొండ మండలాల్లో రూ.36.33 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ ఏడాది కూడా ధాన్యం కొనుగోలుకు 40 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. బాలానగర్ మండలంలో చిన్నరేవల్లి, బాలానగర్, హేమాజీపూర్, మొదంపల్లి, బాలానగర్ సింగిల్ విండో సొసైటీ, జడ్చర్ల మండలంలో బాదేపల్లి, నస్రుల్లాబాద్, కోడ్గల్, పెద్దఆదిరాల గ్రామాల్లోనూ, మిడ్జిల్ మండలంలో భైరంపల్లి, చిలువేరు, దోనూరు, కంచన్ పల్లి, కొత్తూరు, మల్లాపూర్, మసిగుండ్లపల్లి, మిడ్జిల్, మున్ననూరు, వల్లభురావుపల్లి, వెలుగొమ్ముల, వేముల,వాడ్యాల గ్రామాల్లోనూ, నవాబుపేట మండలంలో చౌడూరు, గురుకుంట,కాకర్లపహాడ్, కారుకొండ, కొల్లూరు, కూచూరు, లింగంపల్లి, లోకిరేవు, నవాబుపేట, ఇప్పటూరు, రుద్రారం, పోమాల్ తదితర గ్రామాల్లోనూ, రాజాపూర్ మండంలో ఈద్గాన్ పల్లి, రాఘవాపూర్, రాజాపూర్, రంగారెడ్డి గూడ గ్రామాల్లోనూ, ఉర్కొండ మండలంలో జకినాలపల్లి, బొంరాస్ పల్లి, ఉర్కొండపేట గ్రామాల్లోనూ వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. ప్రభుత్వం ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకాలు సక్రమంగా ఉంటాయని, ఎంఎస్పి ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తారని, అందుకే రైతులందరూ ఈ కేంద్రాలను వినియోగించుకోవాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ధాన్యం అమ్మకానికి రావడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ రైతులందరికీ ఈ కేంద్రాలకు సంబంధించిన సమాచారం ఉండాలన్న లక్ష్యంతో ముందుగానే ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తంగెళ్ల జ్యోతి, మార్కెట్ వైస్ ఛైర్మెన్ రాజేందర్ గౌడ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సునీత, ఐకేపీ ఏపీఎం మాల్యా నాయక్ , పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, జడ్చర్ల ఎమ్మార్వో, ఎంపిడీఓ, ఎఇఓ, తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపూర్ మండల కేంద్రానికి విద్యాశాఖ అధికారిగా షేక్ ఫారూక్ హుసేన్ నియమితులు అయినా సందర్భంగా మదనాపురం మండల కేంద్రంలో విద్యాశాఖ ఆఫీసులో వారి చాంబర్లో కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ రావుఫ్, టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అంజాద్ అలీ, మండల కాంగ్రెస్ నాయకుడు గుండ్రతీ సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి...

**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పట్టణంలో నెలకొన్న సమస్యలు తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సిములు అన్నారు. మంగళవారం నాడు కోస్గి సమస్యలపై నూతనంగా విచ్చేసిన కమీషనర్ నాగరాజు కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ కోస్గి పట్టణంలో ని పలు వీధుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలకు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వీధి కుక్కలు గుంపులుగా ఏర్పడి పసిపిల్లల పైకి వెళ్తున్నాయని, రాత్రిళ్ళు అరుస్తూ ప్రజలకు నిద్రాహారాలు లేకుండా చేస్తున్నాయని అన్నారు. గతంలో కోస్గి పట్టణానికి జిల్లా కలెక్టర్ విచ్చేసి స్వయంగా వీధులన్నీ పర్యవేక్షించి సమస్యలు అన్నింటినీ నెల రోజులల్లో సమస్యలు అన్నీ తీర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించిన ఒక్క పనీ కూడా పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నాయని తెలిపారు. ఆదివారం సంత బజారు కావడంతో రామాలయం నుండి శివాజీ చౌరస్తా వరకు లోపలికి వాహనాలను రాకుండా నియంత్రించాలని ఎన్ని సార్లు మొర పెట్టిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణంలో పారిశుధ్య పనులు పడకేసినవి ప్రజల ఆరోగ్య శ్రేయస్సుకై పారిశుధ్య పనులు వేగవంతం డిమాండ్ చేశారు.

## చిన్ననాటి మిత్రుడు వంగూరు బాబు కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు
## టి,పి,యు,ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి,ఎంబీ హై స్కూల్ లో చదువుకున్న 1991,10 వ తరగతి బ్యాచ్ చిన్ననాటి మిత్రుడు బాబు ఇటివల అనారోగ్యంతో మృతి చెందడం జరిగినది. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చిన్ననాటి మిత్రులు కలిసి 31,500 రూపాయలను ఆర్థిక సహాయం వారి భార్య సరళ కు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిత్రులు గంధం రాములు, హైదర్ ఆలీ, సత్యం, చంద్ర శేఖర్, చాంద్ పాషా, నరేందర్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని అనంతపురం సమీపంలో దయ్యాల వాగు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి తనయుడు పటేల్ రామచందర్ రెడ్డి మృతి చెందారు వారి స్వగృహం లోని కుర్తి రావుల చెరువు గ్రామంలో అంతిమ యాత్రలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని పాడెను మోసారు. ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి గురించి ముగిసిన శిక్షణ కార్యక్రమం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో స్వచ్ఛమైన త్రాగునీటినీ ప్రజలకు అందించడానికి కృషి చేయాలని అధికారులు సూచించారు. అదేవిధంగా నాలుగు రోజుల పాటు శిక్షణ పూర్తి అయిన సందర్భంగా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ పుల్లారెడ్డి చేతుల మీదగా వారికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో కాలప్ప, సూపర్ డెంట్ హరీష్ రెడ్డి, ఏఈఈ శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్లో మేము రాయించలేదని లబ్ధిదారులపై అధికారుల ఒత్తిడి

**- రోషన్ హెచ్.పీ గ్యాస్ పై విచారణ చేసిన అధికారులు**

**- ఒక్కొక్క సిలిండర్ 900 కు ఇస్తున్నారన్న లబ్ధిదారులు**
**- విచారణకు అలంపూర్ చౌరస్తాకు రావాలని లబ్ధిదారులకు అధికారుల ఫోను**
**- మేము పేపర్ కు రాయమని చెప్పలేదని సంతకం పెట్టాలన్న అధికారులు**
**- పేపర్ కు రాపించింది మేమే అంటున్న లబ్ధిదారులు**
**- జాయింట్ కలెక్టర్కు నివేదిక ఇచ్చామంటున్న అధికారులు**



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం రోజు అలంపూర్ లోని రోషన్ హెచ్.పీ గ్యాస్ పై విచారణ చేపట్టారు. విచారణ చేపట్టిన అధికారులు ఉన్నది ఉన్నట్లుగా చేయాల్సిన బాధ్యత ఉన్న ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా లబ్ధిదారుల నుండి సంతకాల కొరకు విపరీతమైన ప్రయత్నం చేసినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఏకంగా లబ్ధిదారుల్ని భయభ్రాంతులకు గురి చేసే విధంగా మేము చెప్పినదే వేదంగా మీరు వినాలని నేను జిల్లా అధికారిని మాట్లాడుతున్నానని మీరు ఎక్కడ ఉన్నారు మేము చెప్పే విధంగా మీరు వినాలని ఫోన్లో సంభాషించినట్లు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా ఆలంపూర్ చౌరస్తాలోని రోషన్ హెచ్పి గ్యాస్ కార్యాలయంలో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కూర్చొని లబ్ధిదారులకు ఫోన్ చేసి మీరు పేపర్ వాళ్లకు ఫిర్యాదు చేశారని ఆలంపూర్ చౌరస్తాలోని రోషన్ హెచ్పీ గ్యాస్ కార్యాలయం దగ్గరకు రావాలని తెలపడంతో ఒకసారిగా లబ్ధిదారులు అధికారులపై మండిపడ్డారు. మేము అక్కడికి ఎందుకు వస్తామని అల్లంపూర్ ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఒక్కొక్క సిలిండర్ రూ 900 రూపాయలు ప్రకారం సరపర చేస్తున్నారని మీరే అల్లంపూర్ కు వచ్చి విచారణ చేపట్టాలని లబ్ధిదారులు అధికారులను డిమాండ్ చేయడంతో వెంటనే స్పందించిన జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు హుటాహుటిన అల్లంపూర్ కు తరలి వెళ్లారు. అలంపూర్ లోని కొంతమందిని విచారణ చేయగా ఒక్కొక్క సిలిండర్ రూ. 900 ప్రకారం రోషన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఇస్తున్నారని వాస్తవంగా 875 రూపాయలకే ఇవ్వాల్సి ఉండగా అదనంగా 25 రూపాయలు తీసుకుంటున్నారని లబ్ధిదారులు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు తెలుపగా వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ధర్మరాజు అనే లబ్ధిదారుడు సూర్య దినపత్రికలో తన అభిప్రాయాన్ని రాయగా జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అతనిని పేపర్ కు మేము రాయమని చెప్పలేదని తెల్లపాయసంపై సంతకం పెట్టాలని అధికారులు చెప్పడం జరిగిందని ధర్మరాజు అనే వ్యక్తి అధికారులపై మండిపడడంతో అధికారులు వెనక్కి తగ్గారు. అలాగే మెకానిక్ రహమత్ అనే వ్యక్తి తన కుమారుడిని హైదరాబాద్లో కాలేజీలో వదిలి వెళ్లడానికి వెళ్లగా అతని మెకానిక్ షాపు దగ్గరికి వెళ్లిన జిల్లా అధికారులు అతనికి ఫోన్ చేసి ఫోన్లో అతనిపై మండిపడడంతో ఉన్నది ఉన్నట్లు చెప్పడం తప్పు అని గత కొన్ని సంవత్సరాలు నుండి ఒక్కొక్క సిలిండర్ 900 రూపాయలకు ఇస్తున్నాడని ఎక్కడబడితే అక్కడ ఆపి సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ ఆదేశాల మేరకు సిలిండర్ను ఇంటిదగ్గర ఇవ్వాల్సి ఉండగా ఎందుకు ఇవ్వడం లేదని వాటిని పేపర్లో మేము రాయిస్తే మాపై మీరు ఫోన్ చేసి దబాయించడం ఏమిటని అధికారులను ప్రశ్నించడంతో అధికారులు వెనక్కి తగ్గారు. గత కొంతకాలంగా ఆలంపూర్ ప్రజలతోపాటు గ్రామాల ప్రజలకు ఒక్కొక్క సిలిండర్ ధర 900 రూపాయలకు ఇస్తున్న వైనాని ఆలంపూర్ ప్రజలు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇంత తథాంగం నడుస్తున్న అలంపూర్లో విచారణ చేపట్టిన జిల్లా ఎన్ఫోర్స్మెంట్ డి ఎస్ సి ఓ స్వామి కుమార్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డీటీ బ్రహ్మయ్యలు అలంపూర్ ప్రజల తో విచారణ చేపడుతున్న సమయంలో అలంపూర్ లోని కొంతమంది ప్రజలు అలంపూర్ ప్రజలకు న్యాయం చేయాలని ఒక్కొక్క సిలిండర్ ధర 900 రూపాయలకు ఇస్తున్నారని అదనంగా 25 రూపాయలు ఎందుకు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించగా అలా తీసుకోకూడదని ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ 875 రూపాయలు మాత్రమే తీసుకోవాలని అదనంగా 25 రూపాయలు తీసుకోకూడదని అధికారులు ప్రజలకు సూచించారు. ఇంతవరకు అధికారులు ఇంత అవినీతి జరుగుతున్న ఎందుకు పట్టించుకోలేదని ఆలంపూర్ లోని కొంతమంది ప్రజలు అధికారులను ప్రశ్నించగా అధికారులు సమాధానం దాటవేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మొదటి రోజు సూర్య దినపత్రికలో రైతు కమిటీ సభ్యుడు ధర్మరాజు అభిప్రాయం రావడంతో ముందుగా అతనికి అధికారులు ఫోన్ చేసి మీరు ఎక్కడ ఉంటారని ఏమి చేస్తారని పేపర్ వాళ్లకు రోషన్ హెచ్పీ గ్యాస్ పై ఫిర్యాదు చేశారని మీరు వెంటనే అలంపూర్ చౌరస్తాకు రావాలని అధికారులు చెప్పడంతో రైతు కమిటీ సభ్యుడు ధర్మరాజు అధికారులపై తీవ్రంగా మండిపడ్డాడు. ప్రజల తరఫున ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే అలంపూర్ చౌరస్తాలోని రోషన్ హెచ్పీ గ్యాస్ కార్యాలయంలో ఉండి ఫోన్ల ద్వారా లబ్ధిదారులకు ఫోన్లు చేసి మీరు విచారణకు రావాలని చెప్పడం ఎంతవరకు సభామని లబ్ధిదారులు అధికారులను తీవ్రంగా ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లా సివిల్ సప్లై డి ఎస్ సి ఓ స్వామి కుమార్ లబ్ధిదారులపై ఫోన్లో ఒకసారిగా ఆక్రోషన్ వ్యక్తం చేయడంతో లబ్ధిదారులు ఎదురు దాడిలో ఫోన్లో మాట్లాడడంతో కొద్దిగా వెనక్కి తగ్గడం జరిగిందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ వారు ప్రజలకు అన్యాయం చేస్తున్న అట్టి అన్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్న గ్యాస్ ఏజెన్సీ వారికి సపోర్ట్ చేస్తూ నష్టపోతున్న లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ లబ్ధిదారులకు వెన్నుపోటు పొడుస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. అలంపూర్ కు మంజూరైన రోషన్ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీని అలంపూర్ లోని ఏర్పాటు అయ్యే విధంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కలెక్టర్ ను కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులను సూర్య విలేకరి విచారణ వివరాలను అడగగా ప్రజలకు లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా నివేదిక తయారు చేశామని ఇట్టి విషయాన్ని జోగులాంబ గద్వాల జిల్లా జాయింట్ కలెక్టర్కు అందించడం జరిగిందని గ్యాస్ ఏజెన్సీ వారు వాస్తవంగా లబ్ధిదారులకు ఒక్కొక్క సిలిండర్ను 900 రూపాయలకు అందించారని విచారణలో తేలిందని అదనంగా 25 రూపాయలు లబ్ధిదారుల నుండి వసూలు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. జిల్లా అధికారుల తగు చేరలకై నివేదిక సమర్పించడం జరిగిందని సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు లబ్ధిదారులకు తెలిపారు.

# నిరుద్యోగాన్ని రూపుమాపడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలం

**- నౌకరీ దో, నషా నహి చలో ఢిల్లీ మహా ధర్నా**
**- పాల్గొన్న యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్**



**లింగాల, మేజర్ న్యూస్:** నిరుద్యోగాన్ని రూపుమాపడం, మాదకద్రవ్యాలను అరికట్టడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ఆరోపించారు. జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు బుధవారం ఢిల్లీలో జరిగిన నౌక్రీదో, నషా నహి చలో ఢిల్లీ మహా ధర్నా కార్యక్రమం లో డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి భవిష్యత్తు యువతేనని అట్టి యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి కల్పించకుండా విస్మరిస్తుందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి అవలంబిస్తున్న విధానాల వల్లనే దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, మాదకద్రవ్యాల ఊబిలో యువత చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని వాపోయారు. భారతీయ యువజన కాంగ్రెస్ యువతకు అండగా నిలిచి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందన్నారు. దేశ యువత హక్కుల కోసం భారతీయ యువజన కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశం నలుమూలల నుంచి వచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ రాజధాని వీధిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జి సురభి దివేది, సయ్యద్ ఖలీద్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, జక్కటి శివ చరణ్ రెడ్డి, ఆంక్షా రెడ్డి, మిట్టపల్లి వెంకట్ పాల్గొన్నట్లు తెలిపారు.

# గ్రామాల కు కొత్త రహదారులు మంజూరు

**- కృషి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు కృతజ్ఞతలు**



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రహదారులకు నిధులు కేటాయిస్తూ మంజూరు చేసింది. మండలంలో నెల్లికొండి నుండి దమగ్నాపూర్ వయా సీతారాంపేట్ గ్రామాలకు బిటి రోడ్డును మంజూరు చేసింది. లక్ష్మీదేవిపూర్ గ్రామం నుంచి మద్దూరు లింకు రోడ్ వరకు బిటి రోడ్డు మంజూరు చేసిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రామీణ రోడ్లు గుంతలమయమై ప్రజలు ఇబ్బందులను పడుతున్న దుస్థితిని చూసి స్థానిక ఎమ్మెల్యే, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పల్లెలకు కొత్త రహదారులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## మన్ననూరులో అక్రమ కట్టడాల కూల్చివేత
## -నల్లమల లో హైడ్రా తరహా కుల్చివేతలు ప్రారంభం
## -అక్రమార్కుల గుండెల్లో గుబులు




**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** నల్లమల ప్రాంతంలోని మన్ననూరు గ్రామంలో ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను బుధవారం అధికారులు కూల్చివేశారు .రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని ప్రభుత్వం ప్రకటించడం అదేవిధంగా అచ్చంపేటలో హైడ్రా తరహా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ హెచ్చరించిన అనతి కాలంలోనే అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయడం ప్రారంభించారు. మన్ననూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు వ్యాపారం నిమిత్తం నిర్మాణాలు చేపట్టారు. గతంలో వారికి హెచ్చరికలు చేసి నోటీసులు ఇచ్చినప్పటికీ వారు సొంతంగా తొలగించుకోకపోవడంతో ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని గ్రామ కార్యదర్శి భీముడు తెలిపారు .అక్రమ కట్టడాల కూల్చివేతలు ప్రారంభించడంతో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన పలువురిలో భయాందోళనలు మొదలయ్యాయి.

## ఉమామహేశ్వర దేవస్థాన అభివృద్ధికి దాతల విరాళం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర స్వామిని బుధవారం హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతానికి చెందిన డాక్టర్ మధుమూర్తి గాయత్రి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేస్తూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా 64 వేల రూపాయలు విరాళం అందజేశారు. విరాళం అందించిన దాత మధుమూర్తి దంపతులను ఆలయ సిబ్బంది సన్మానించి,వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీస్సులు అందించారు. అనంతరం దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి తో కలసి ఆలయ అభివృద్ధిపై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు పవన్, సైదులు, ఆలయ అధికారులు అర్చకులు తదితరులు ఉన్నారు.

## చైర్మన్ బీరం మాధవరెడ్డిని సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో శ్రీశైల ఉత్తరముఖ ధారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్గా నూతనంగా నియామకమైన బీరం మాధవరెడ్డిని బుధవారం ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జబ్బు వెంకట్ యాదవ్ బీరం మాధవరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సాధించిన కంబగిరి సుప్రియ కు 25000 వితరణ.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ పెద్దలు గార్లపాటి సుదర్శన్ సుదర్శన్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం అంబగిరి గ్రామానికి చెందిన సుప్రియ అనే అమ్మాయి ఎంబిబిఎస్ చదువుతున్న అమ్మాయికి బుధవారం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా వలపట్ల కు చెందిన వరమ్మకు 50,000/-వర్త్ గల బీఈడీ సీట్ తమ కళాశాలలో ఇచ్చి పేద విద్యార్థుల పట్ల ఉన్న తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కటకం రఘురాం, పాపిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

## పశువులకు గాలిటుకుంటూ టీకాలు అవసరం..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** పశువులకు సీజనల్ పరంగా వచ్చే వ్యాధుల నివారణకు గాలికుంటు టీకాల అవసరమని ఇంచార్జీ పశువైద్యాధికారి శ్రీనాథ్ అన్నారు. బుధవారం వెల్దండ మండలంలో అజిలాపూర్. తిమ్మనోని పెల్లి. బుడ్డోని పల్లి గ్రామాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి సిబ్బంది నరేష్ రెడ్డి, వెంకన్న. రియాజ్. నరసింహ. శ్రీను. తిరుపతయ్య, మొగులయ్య, బాలు. సాయిబాబా. విజయేందర్. రైతులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోనేందుకే కొనుగోలు కేంద్రాలు
### - ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గం లోని తాడూరు మండలం చర్ల ఇటిక్యాల గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యం చెందకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి అమ్ముకోవాలని సూచించారు. సన్న వడ్లకు 500 బోనస్ ప్రకటించిన విధంగానే ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. రైతుల ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యమైన కంటిచూపునూ కలిగి ఉండాలి
### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .వి. స్వరాజ్య లక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన కంటి చూపును కలిగి ఉండాలని, దృష్టి ,లోపాలు నివారణ కొరకు పౌష్టికాఆహారంతో పాటు,తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మీ అన్నారు.బుధవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో102 గదిలో తెలంగాణ విజన్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు.శరీర అవయాలలో అన్నింటికంటే కంటి దృష్టి ప్రధానమని,ప్రతి ఒక్కరు కంటి చూపు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ విజన్ సెంటర్ ప్రతి బుధ,శుక్రవారలు కంటి సిబ్బంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఈ ప్రాంత ప్రజలు తప్పనిసరిగా ఉచిత కంటి ఆరోగ్య పరీక్ష సేవలను వినియోగించుకోవాలని సూచించారు.దృష్టి కలిగి ఉండుటకు ప్రతిరోజు భుజించే ఆహారంలో విటమిన్ ఏ సంబంధిత ఆహారాన్ని తీసుకోవాలని ఆమె అన్నారు.జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ద్వారా నిర్వహించిన ప్రత్యేక కంటి శిబిరంలో రోగులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించిన ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ పూర్తి దృష్టిలోపం,కంటిలో క్యాటరాక్ట్ పొరగలిగిన 12 మందిని మహబూబ్ నగర్ లయన్ రామిరెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్స్ లో రోగులను పంపించారు.వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట్ దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు, ఆప్తాలమిక్ అధికారులు కొట్ర బాలాజీ, వెంకటేష్,వెంకటస్వామి, ఆరోగ్య సిబ్బంది ఆర్.శ్రీనివాస్, నరసింహ, సురేష్,సుకుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు రాధాకృష్ణ,తెప్ప శ్రీనివాస్,చంద్రశేఖర్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి,కళ్యాణ్,ప్రకాష్,కుమార్, రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి
### - మండలంలో 28 మంది నూతన ఉపాధ్యాయులు నియామకం
### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. బుధవారం ఎంఆర్సి కార్యాలయంలో నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అక్షరస్యత శాతం పెంచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపు కోసం ప్రభుత్వం డీఎస్సీ డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయుల నియామకం చేపట్టిందని అన్నారు. అందులో భాగంగానే మండలంలో 28 మంది నూతన ఉపాధ్యాయులు ఎస్జిటి 22, ఎస్ఏ (సాంఘిక శాస్త్రం)3, ఎస్ఏ (జీవశాస్త్రం)2 , లాంగ్వేజ్ పండిత్( హిందీ)1మంది రిపోర్ట్ చేస్తూ విధులు చేరారని తెలిపారు .విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని సూచించారు. ఉపాధ్యాయులు తమ బాధ్యతలను విస్మరించకుండా అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెస్తూ విద్యార్థులు చదువులో రాణించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబటి పల్లి హైస్కూలు హెచ్ యం ఇందిర, పిఆర్టియు మండల అధ్యక్షులు పాండుగౌడ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కార్యదర్శి రాందాస్ ఎమ్మార్సీ సిబ్బంది సాయికిరణ్, శ్రీనివాసులు, విష్ణు, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## జాడ లేని క్రీడా ప్రాంగణాలు
### - ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. కుతూబ్




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో క్రీడా ప్రాంగణాల జాడయే లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. కుతుబ్ ఆరోపించారు. బుధవారం అమరచింత పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం యువతలో క్రీడా నైపుణ్యం, క్రీడలపై ఆసక్తి పెంచేందుకు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కాగా అమరచింత పురపాలక లోని 10 వార్డులలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయుటకు ఆనాడు ప్రభుత్వ ఆదేశాలు ఉన్న పాలకవర్గం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయుటలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. కేవలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో క్రీడా ప్రాంగణాల బోర్డులను పెట్టారు. ఆ పాఠశాలల ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల బోర్డులు కనిపించడం లేదని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ లు కుమ్మక్కై క్రీడా ప్రాంగణాలకు మంజూరైన నిధులను న్యాయం చేశారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలకు ఎన్ని నిధులు మంజూరు చేశారు, ఎంత ఖర్చు చేశారనే వివరాలను పూర్తిగా ప్రజలకు పాలకవర్గం తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత పాలకవర్గం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు కావస్తున్న అమరచింతను ఏ మాత్రం అభివృద్ధి చేయకపోవడం విడ్డూరమని ఆయన ఆందోళన చెందారు. ప్రజలకు సరైన సమాధానం చెప్పకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాల్, విజయ్, అనురాగ్, ఎండి మైబు, కిరణ్, విజ్ఞాన్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ మరమ్మత్తులు చేపట్టి పంట పొలాలు కాపాడాలని డి ఈ కి రైతుల వినతి..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోతేపల్లి. లింగారెడ్డిపల్లి గ్రామాలమీదుగా వెళ్తున్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి 82 ప్యాకేజ్ నెంబర్ 29 కాల్వ పలు మార్లు తెగి రైతుల పొలాల్లో నీళ్లు నిలిచి పంటలు దెబ్బతింటున్నాయని కాలువకు మరమత్తులు చేపట్టి రైతుల పొలాలు కాపాడాలని నీటిపారుదల డి ఈ సమ్మయ్య కు బుధవారం గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా కాలువపై రైతు వెళ్లేందుకు వంతెనల నిర్మాణం లేకపోవడంతో రైతులు తాత్కాలిక నిర్మించుకున్న అడ్డు కట్టల వల్లనే కె ఎల్ ఐ కాలువ పల్లు మార్లు తెగడం జరుగుతుందని అధికారులు స్పందించి వెంటనే కాల్వ మరమ్మత్తు పనులు చేపట్టాలని రైతులు వినరు కోరారు. గత 15 రోజుల కిందట మండల కేంద్రంలోని లచ్చపురం వద్ద కాల్వకు గండిపడి నీరంతా పంట పొలాల్లోకి నీరంతా చేరి పంట పొలాల పూర్తిగా దెబ్బ తిన్నాయని .మరోసారి మంగళవారం కాలువ ద్వారా నీరు ఎక్కువ రావడంతో పోతపల్లి గ్రామ శివారులో మరో సారి కట్ట తెగిపోయి రైతుల పంట పొలాలలోకి నీల్లు రావడంతో ఇసుక మేటలు ఏర్పడయని రైతులు వాపోయారు . అధికారులు అప్రమత్తంగా ఉండి కాల్వ మరవత్తు పనులు చేపడితే రైతుల ఇబ్బందులు తొలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తగుల్ల కొండల్ యాదవ్. ఉడుత శ్రీశైలం. ఉడత బాలస్వామి. ఉడుత శివ. ఉడుత శివ, ఉడుత మల్లేష్, జబ్బు ఎల్లయ్య. ఉడుత వీరయ్య. ఉడుత అమృతయ్య లతోపాటు తదితరులు ఉన్నారు.

## రాజు సేవలు మరువలేనివి. -కాకర్ల భీమయ్య అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** సరాఫ్ రాజు సేవలు మరువలేనివని అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య అన్నారు. ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందిన రాజు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మెయిన్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి అయ్యప్ప దీక్ష సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల భీమయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సైతం రాజు ఎనలేని సేవలు చేశారని ఆయన కొనియాడారు. అంతేకాక అయ్యప్ప శబరిపీఠ సన్నిధాన నిర్మాణానికి ఎంతో ఆర్థిక సాయం అందించిన మహా గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. తన వద్దకు వచ్చిన వారికి తన వంతు సహాయం అందిస్తూ అందరి మనలను పొందుతూ ఈ రోజు ఆయన లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన అన్నారు. ఆయన చేసిన సహాయం ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు సరాఫ్ నాగరాజు, సన్నిధాన సీనియర్ గురుస్వాములు అప్పి, జంగిటి వెంకటేశ్, బొంబాయి బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి అంజి,వినయ మిత్ర యాదవ్ లతోపాటు వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన కౌన్సిలర్లు..



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాగరాజును కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు సన్మానించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో నూతనంగా నియమింపబడ్డ కమిషనర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జు రాములు, కొడిగంటి హరికుమార్, నాగులపల్లి శ్రీనివాస్, మాస్టర్ శ్రీనివాస్, బెజ్జు రామచందర్, తుడుం శ్రీనివాస్, రాస్నం బాల్ రాజ్ తదితరులు మాట్లాడుతూ కమిషనర్ నాగరాజు కోస్గి మున్సిపల్ కమిషనర్ గా రావడం సంతోషంగా ఉందని అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలపై దృష్టి ధరించి పట్టణ ప్రగతిలో ముందుండాలని కోరారు.అదే విధంగా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవలు అందించాలని నూతన కమిషనర్ ను కోరారు.

## జిల్లా ఎస్పి ని కలిసిన కోస్గి నూతన ఎస్ఐ కె. బాల్ రాజ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** కోస్గి నూతన ఎస్ హెచ్ఓ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం బుధవారం రోజు మధ్యాహ్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ కోస్గి ఎస్సై కె బాల్ రాజ్ కి శుభాకాంక్షలు తెలిపి కోస్గి మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం శాంతి భద్రతను కాపాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ సూచించారు.

## జర్నలిస్టును పరామర్శించిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన సివిఆర్ న్యూస్ రిపోర్టర్ నరేష్ నిన్న గత మంగళవారం. మహబూబ్ నగర్ వెళ్తుంటే బైక్ స్కిడ్ అయ్యి కిందపడి కాలుకు గాయం కాగా మహబూబ్నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో జాయిన్ అయిన విషయం తెలుసుకున్న జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ బుధవారం నాడు దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి వారి ఆదేశానుసారం ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి నరేష్ జర్నలిస్టు ను పరామర్శించి ఎమ్మెల్యే గారు కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాజేందర్ గౌడ్ .శ్రీనివాసులు వెంకట్ నర్సింలు. శ్రీనివాస్ . ఉన్నారు.

## ఐటిఐ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ.

### - జిల్లా కార్మిక అధికారి మహేష్ కుమార్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** భవన తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర రంగాల కార్మికుల సంక్షేమ బోర్డు సహకారంతో పదవ తరగతి పాసైన యువ భవన నిర్మాణ కార్మికులకు మరియు భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఐటిఐ కోర్సు లలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నారాయణపేట జిల్లా లేబర్ కార్మిక సహాధికారి మహేష్ కుమార్ బుధవారం రోజు వెల్లడించారు. ఈ విషయంలో తెలియజేయడానికి జిల్లా కేంద్రంలోని నిర్మాణ పనులలో ఉన్న కార్మికుల దగ్గరికి వెళ్లి చైతన్యం కలిగించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన, భవన నిర్మాణ మరియు ఇంతర నిర్మాణ సంక్షేమ మండలి నందు గుర్తుంపు కార్డు పొందిన భవన నిర్మాణ యువ కార్మికులు లేదా వారి పిల్లలకు ఐటిఐ లో మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్, పారిశ్రామిక రోబోటిక్ తయారీ పద్ధతులు ,డిజిటల్ ,ఆర్టిసన,బెసిక్ డిజైనర్ ,సి ఎన్ సి మిచినింగ్ తదితర కోర్స్ లలో ప్రవేశానికి ఈనెల 19 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అయన తెలిపారు. అర్హత పొందిన వారికి తెలంగాణ భవన మరియు ఇంత నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా ఫీజు చెల్లింపబడును అని అన్నారు.ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు ఉపయోగించువాలని కోరారు.

## ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి. - యస్.ఐ వై భాగ్యలక్ష్మి రెడ్డి.



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్. పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, కమ్యూనల్ గొడవలకు వెళ్లరాదని, సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టరాదని, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై మక్తల్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చినాయి అని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్ లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు, లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయస్ఐ శంకరయ్య, హెచ్ సి.లాల్ సింగ్, హెచ్.జి శంకర్ నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు: - జిల్లా ఎస్పీ



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

## ఆహారం వృధా చేయడం ఆపేద్దాం..! మిర్జాపూర్ లో విద్యార్థుల ప్రతిజ్ఞ.




**కోస్గి మేజర్ న్యూస్:** జీవకోటికి ఆహారం అతి ముఖ్యమైనదని,దాన్ని వృధా చేయడం ఆపేద్దామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషకాహారం- ఆహార భద్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ హరిత దళ పాఠశాల సమన్వయకర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ ప్రతి ప్రాణికి గాలి, నీరు, తర్వాత ఆహారం అతి ముఖ్య మైనదని గుర్తు చేశారు. తగిన ఆహారం తీసుకోవడం పై అందరికీ హక్కు ఉంటుందని అన్నారు. ఆహారం కొరత అనేది దేశ సామాజిక, ఆర్థిక పరిస్థితులపై ప్రభావం చూపుతాయని అన్నారు. పోషకాహార ఆవశ్యకతపై నేటికీ ప్రజల్లో అవగాహన కరువైందని అన్నారు. వాతావరణ మార్పులు, ఆర్థిక మాంద్యం నిరుపేద కుటుంబాల ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నదని అన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న వివిధ రకాల కాలుష్యాలు వల్ల ఆరోగ్యకరమైన ఆహారం దొరకడం కష్టంగా మారిందని అన్నారు. మూడు పూటలా తిండి లేనివారు ఎందరో ఉన్నారని ఆహార వృధా చేయడం మానుకోవాలని విద్యార్థులకు సూచించారు. రోజు తినే ఆహారంలో పోషకాలు ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. అంతకుముందు ఆహారాధన్యాల నిలువ పై వీడియో ప్రదర్శన తిలకించారు. వ్యవసాయ పద్ధతుల్లో మార్పులను ప్రోత్సహించడం, పోషకాహార వ్యవస్థను అవగాహన చేసుకోవడం వాటితో ఆహార భద్రత ను పొందవచ్చని అన్నారు. 9వ తరగతి జీవశాస్త్రం లోని ఆహార ఉత్పత్తి సవాళ్లు అనే పాఠ్యశం కు అనుబంధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు -షి టీమ్ పోలీసులు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారిఆదేశాల మేరకు బుధవారం రోజు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలుపై ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్ధాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు గేమ్స్ ఆడాలని ఏదో ఒక గేమ్ పై మక్కువ చూపాలని జేమ్స్ ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, ప్రిన్సిపల్ తిరుపతయ్య, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నరసింహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కలెక్టర్ సమీక్ష సమావేశం

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవమేనా శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 31 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం జాతర ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి తెలిపారు .ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరు కానున్నట్లు ఈవో తెలిపారు . ఈ సమావేశానికి భక్తులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

## సమసమాజాన్ని నిర్మించాలి - యంఈఓ నాగ్యనాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబ్ పేట్ మండల పరిధిలో వివిధ గ్రామాలలోనూతనంగా 2024 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి నాగ్య నాయక్ కి జైనింగ్ రిపోర్ట్ ను అందించడం జరిగింది. ఈసందర్భంగామండల విద్యాధికారి నాగ్య నాయక్ నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో చదివే విద్యార్థులు పేద విద్యార్థులు కాబట్టి వారికి నాణ్యమైన విద్యను అందించడంతోపాటు,క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించి ఆవిద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది నవాబ్ పేట్ మండలాన్ని విద్య లో మన జిల్లాలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య, నవాబుపేట్ అధ్యక్షులుయాదయ్య మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్,మండల అసోసియేట్ అధ్యక్షులు మల్లికార్జునరాజు,సిఆర్పి జనార్దన్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బిజేపి సభ్యత్వం తీసుకొని...పార్టీ బలోపితానికి కృషి చేయాలి

### - ఎస్టీమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మిడ్జిల్ మండల కేంద్రానికి సభ్యత నమోదు కార్యక్రమ పరిశీలనకు ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. మిడ్జిల్ మండల భారతీయ జనతా శాఖ సన్మానించడం జరిగింది. మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరూ మెంబర్షిప్ చేసుకోవాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ మెంబర్షిప్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షులు నరెందర్,మహబూబ్నగర్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, మహేందర్, మండల ప్రధాన కార్యదర్శులు వాసు, మండల వైస్ ప్రెసిడెంట్ వేంకట్ రెడ్డీ, వివిధ బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు పాల్గోన్నారు.

## చెకుముకి సైన్సు గోడ పత్రిక ఆవిష్కరణ




**పాలమూరు మేజర్ న్యూస్ :** చెకుముకి సైన్సు సంబరాలు 2024 గోడ పత్రికను కలెక్టర్ విజయెందిర బోయి బుధవారం తన చాంబర్లో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు వెంకటస్వామి ,ప్రమోద్ కుమార్ ,అశోక్ గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే లా చెకుముకి సైన్సు సంబరాలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. నవంబర్ 7న పాఠశాల స్థాయిలో 21న మండల స్థాయిలో 28న జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థులు పాల్గొనేలా చూడాలని డీఈవో ఎంఈఓ లు కృషి చేయాలని కోరారు.

## దొంగతనాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి మార్కెట్ లో అవేర్నెస్ ప్రోగ్రాం




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని బుధవారం నాడు మార్కెట్ సంత కొనసాగుతున్న సందర్భంగా. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్. దొంగతనాలు పైన. దేవరకద్ర మార్కెట్ సంతలో సంతకు వచ్చేటటువంటి వ్యాపారస్తులకు ప్రజలకు పోలీస్ శాఖ ఎస్సై నాగన్న వారి ఆధ్వర్యంలో అవగాహన అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ .ప్రస్తుతం సమాజం లో సైబర్ క్రైమ్ దొంగతనాలు చాలా జరుగుతున్నాయి అందుకే సంతకు వచ్చే వాళ్ళు రైతులు ప్రతి ఒక్కరూ క్రయవిక్రయాలు కొనుగోలు జరుపుకునేందుకు ఎన్నో డబ్బులు తీసుకోనీ వస్తారు కావున జాగ్రత్తగా చూసుకోవాలని డబ్బులు పోయిన తర్వాత ఎవరు బాధ్యులు కారని ముందే అప్రమత్తమై దొంగలను పసిగట్టాలని వారు తెలిపారు.

## నవజాత శిశు మరణాల పై వైద్య శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో నవజాత శిశు మరణాల నియంత్రణకు వైద్య శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్యశాఖ అధికారులతో నవజాత శిశు మరణాల పై సమీక్ష నిర్వహించారు. నవజాత శిశు మరణాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న కలెక్టర్, అందుకు గల కారణాలపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంసీహెచ్ లలో నవజాత శిశు మరణాలు చోటుచేసుకోకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో ఎన్ ఐసీయూలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో అబార్షన్లు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే దానిపై ఆడిట్ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అబార్షన్లకు పాల్పడే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కంటి చికిత్సల కోసం ఆప్తాల్మాలజీ విభాగానికి సంబంధించిన ఆపరేషన్ థియేటర్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే క్రిటికల్ కేర్ యూనిట్ విభాగానికి సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎన్ కాస్(నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సర్వీసెస్) సర్టిఫికేషన్ పొందడానికి పీ.హెచ్.సి లు అర్హత సాధించే విధంగా సదుపాయాలను మెరుగు పరచాలని సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు వసతి కల్పించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.సమావేశంలో జిల్లా వైద్యశాఖాధికారి జయచంద్రమోహన్, డిప్యూటీ డీఎంహెచ్ వో, డా .సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమల, చైతన్య గౌడ్, టీఎస్ఎంఐడీసీ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హిందూపూర్ లో ఐకేపీ సెంటర్ ను బుధవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామన్నారు. కాబట్టి రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి ది అన్నారు. అంతేకాకుండా రైతులకు వరి క్వింటాలకు రూ.500 బోనస్ కూడా అందించడం జరుగుతుందన్నారు. ఆనంతరం కేంద్రంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థలాన్ని ఎమ్మెల్యే , అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరగా ఆస్పత్రి నిర్మాణాని చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్ని అధికారులకు సూచించారు. కున్సి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ సుదర్శన్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, అడిషనల్ డి ఆర్ డి ఓ అంజయ్య, డిపిఎం జయన్న, తాహసిల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, సిసి,ఇన్చార్జి ఎపిఎం బస్వరాజ్, మండల సమైఖ్య అధ్యక్షురాలు మారెమ్మ, కార్యదర్శి దేవేంద్రమ్మ, మాజీ ఎంపీపీ పూర్ణిమ పాటిల్, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సురేష్, ఆంజనేయులు గౌడ్, నారాయణ, ఆనంద్ గౌడ్ ,మాజీ సర్పంచ్ మహదేవ్,సోమ శేఖర్ గౌడ్, సద్దాం హుస్సేన్,నల్లే నర్సప్ప, ఎస్సై నవీద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు దేశ ఫెడరల్ వ్యవస్థకు విఘాతం

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** జెమిని ఎన్నికలు దేశ ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ విమర్శించారు. బుధవారం సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే చట్టం ,ఒకే సంస్కృతి ,ఒకే నాయకుడు అన్న సిద్ధాంతంతో కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న చర్చను ప్రజలంతా ఖండించాలన్నారు. కేంద్ర క్యాబినెట్ జెమిలి ఎన్నికలపై వేసిన ఏకసభ్య కమిషన్ మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ రిపోర్టు ఇస్తూ జెమినీ ఎన్నికల పట్ల ఆగమేఘాలపై క్యాబినెట్ ఆమోదించడం బిజెపి ఫాసిస్టు విధానం బట్టబయలైందన్నారు. భారతదేశం రాష్ట్రాల సమూహమని అలాంటి రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, కేంద్ర ప్రభుత్వం ఏకచిత్రాధిపత్యంగా నిరంకుషత్వంగా వ్యవహరించడానికి రాష్ట్రాల హక్కులను కాలరాయడానికి ఫెడరల్ వ్యవస్థను నిర్వీర్యపరిచి ఒకే భాష ,ఒకే చట్టం ,ఒకే దేశం ,ఒకే ఎన్నిక ,ఒకే సంస్కృతి ,అనే పద్ధతుల్లో దేశ సమైక్యతను దెబ్బతీయడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ దాని పరివార సంస్థలు వ్యవహరిస్తున్నాయని దీనిని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు.జెమినీ ఎన్నికలపై ప్రజానీకానికి అవగాహన కల్పించడానికి సిపిఎం కేంద్ర కమిటీ 15 రోజులపాటు ప్రజా అవగాహన కార్యక్రమం చేపట్టిందన్నారు.మోడీ అమిత్ షా అదాని అంబానీల విధానాలను వెనక్కి కొట్టేరకంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వి పద్మ, చంద్రకాంత్, రాజ్ కుమార్, జగన్, నరసింహులు లక్ష్మయ్య ,కడియాల మోహన్ ,దిప్లా నాయక్ పాల్గొన్నారు.

## ముదిరాజుల ముద్దుబిడ్డ పండుగల సాయన్న..

- ఆయన విగ్రహం ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్న...
- ముదిరాజులు పండుగల సాయన్న ఆదర్శంగా తీసుకోవాలి...
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముదిరాజుల ముద్దుబిడ్డ పండుగల సాయన్న ను ముదిరాజు బిడ్డలు ఆదర్శంగా తీసుకోవాలి భూస్వాములు పెత్తందారుల పట్ల విరోచితంగా పోరాడిన పండుగల సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి పేర్కొన్నారు . బుధవారం ఖిల్లా గణపురం మండలం షాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పండుగల సాయన్న విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు డప్పులు. వాయిద్యాలు. ఆడపడుచుల బొడ్డెమ్మల మధ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పార్టీలకతీతంగా ఎంపిక చేద్దామని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేద్దామని అనంతరం గ్రామాలను ఆదర్శంగా అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. మొట్టమొదటగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉండి నిజమైన పేదలను గుర్తించాలని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు అనంతరం గ్రామస్తులు నాయకులు ఎమ్మెల్యే కు శాలువాలతో సన్మానం చేశారు కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కుటుంబానికి అండగాఉంటాం

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మోదంపల్లి గ్రామానికి చెందిన నాయిని స్వామి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చర్లకోల లక్ష్మారెడ్డి అభయమిచ్చారు. బుధవారం బాధిత కుటుంబాన్ని బాలానగర్ మండలం మొదం పల్లి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. తన వంతు సొంతంగా 1,00,000/- రూపాయలు, బిఆర్ఎస్ పార్టీ తరుపున 2,00,000/- రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. బాలానగర్ మండల యూత్ వింగ్ నాయకులు, మొదంపల్లి గ్రామస్తులు నాయిని స్వామి మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా స్వామి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిజిసిసి చైర్మన్ వాల్యా నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ కు 'రెసోనెన్స్' విద్యార్థులు

## - హైదరాబాద్ నుంచి 10, దేశవ్యాప్తంగా 60 మంది రెసోనెన్స్ విద్యార్థులు ఎంపిక



హైదరాబాద్, మేజర్ న్యూస్ : 'రెసోనెన్స్' హైదరాబాదుకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మక ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ (ఐఓక్యూఎం) క్లియర్ చేసి రీజనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (ఆర్ఎంఓ) 2024 కి అర్హత సాధించారు. ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ ని దేశంలోని గణిత ఉపాధ్యాయ సంఘం నిర్వహిస్తుంది. ఇది అపూర్వమైన విజయం. ఎందుకంటే, ఒకే పాఠశాల నుంచి ఇంతమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో మా విద్యార్థులు విజయం సాధించడం సంతోషకరమైన విషయం అన్నారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న దృఢ నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. అద్భుత ఫలితాలను పునరావృతం చేయడం హర్షణీయమన్నారు. గత ఐదారు సంవత్సరాల నుంచి గమనిస్తున్న అంశం ఏమిటంటే, ఐఓక్యూఎంలో ఉత్తీర్ణ సాధించి ఆర్ఎంఓలో అదే కొనసాగిస్తే, ఐఐటీ, నీట్లో అగ్ర స్థానం పొందడం సులభమని తేలిందన్నారు. భవిష్యత్తులో విజయం సాధించేందుకు ఈ కృషిని కొనసాగించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కలిగించడానికి ఉన్నత స్థాయి స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు కఠినమైన సమస్యలను పరిష్కరించే ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు. తక్కువ సమయంలో ఒలింపియాడ్ పరీక్షల్లో విజయం సాధించడమే కాకుండా.. దీర్ఘకాలంలో జేఈఈ, నీట్ పరీక్షలను సులభంగా అధిగమిస్తారని తెలిపారు. ఇది మా కోచింగ్ ప్రత్యేకత అన్నారు. ఈ పాఠశాల జేఈఈ, నీట్, యూపీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు బలమైన పునాది వేయాలన్న దృష్టితో స్థాపించబడిందని తెలిపారు. రెసోనెన్స్ ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళికను రూపొందించిందని చెప్పారు. ఇది విద్యార్థులకు భావనా పరమైన స్పష్టత ఇస్తుందన్నారు. అప్లికేషన్ ఆధారిత బోధనపై ఎక్కువ దృష్టి పెట్టిందన్నారు. ఈ విశిష్ట విధానం విద్యార్థుల విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడుతుందని చెప్పారు. విద్యార్థులు ఐఐటీ, జేఈఈ, నీట్ ఫౌండేషన్ కోర్సులతో పాటు ఐఓక్యూఎం, ఐజేఎస్ఓ, ఎన్ఎస్ఈపీ, ఎన్ఎస్ఈబీ, ఎన్ఎస్ఈసీ, ఎన్ఎస్ఈఏ వంటి వివిధ జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్‌లలో వారి బోర్డ్ పరీక్ష తయారీకి అదనంగా శిక్షణ ఇస్తుందని తెలిపారు.

# అధునాతన ఆర్ డీఎన్ వైద్య చికిత్సతో వృద్ధుని ప్రాణాలు పదిలం

## ఏవిజయవంతంగా చికిత్స అందించిన కేర్ ఆస్పత్రి వైద్యులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బహుళ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న హైదరాబాద్ లోని చికడపల్లి చెందిన వృద్ధునికి బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి రోగి ప్రాణాలను నిలబెట్టారు. అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్), మధుమేహం, తీవ్రమైన హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న 74 ఏళ్ల వృద్ధుడికి అధునాతన ఆర్ డి ఎన్ (రేనల్ డినర్వేషన్ (ట్రీట్మెంట్) వైద్య విధానంలో చికిత్స అందించి స్వాంతన చేకూర్చడం ద్వారా ఈ విభాగంలో కేర్ ఆస్పత్రి పురోగతి సాధించింది. బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రుల మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం. అధిక రక్తపోటు, మధుమేహం, కరోనరీ ఆర్టరీ డిజీస్ తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధ రోగి గతంలోనే కరోనరీ యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు. అయినప్పటికీ ప్రమాదకర రక్తపోటు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాపాయస్థితిలో ఇటీవల బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రిలో చేరారు. అతని ఆరోగ్య ప్రమాణాలు ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యుల పరిశీలనలో తేలింది. అధిక మోతాదులో ఔషధాలను వినియోగించడం సైతం ఇందుకు దోహదం చేసింది. ఈ క్రమంలో రోగి నాన్- ఇస్కీమిక్ హైపర్టెన్సివ్ లెఫ్ట్ వెంట్రిక్యులర్ వైఫల్యాన్ని పొందే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కేర్ ఆస్పత్రి వైద్యులు క్యాథ్ ల్యాబ్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. పి ఎల్ ఎన్ కపర్ది రోగికి మూత్రపిండ ధమనులపై.. అధునాతన ఆర్ డి ఎన్ (రేనల్ డిన్నర్ వేషం (ట్రీట్మెంట్) వైద్య విధానం ద్వారా 11 మార్లు (11 సైకిల్ అబ్లేషన్) సురక్షితమైన చికిత్సను అందించారు. చికిత్స అనంతరం వారం రోజుల్లో రోగి రక్తపోటు మెరుగుపడింది, రోగి ఆరోగ్యం సాధారణ స్థితికి చేరుకోవడంతో అతడు వినియోగించే ఔషధాలను తగ్గించేందుకు వీలు కలిగింది. ఈ సందర్భంగా కేర్ ఆస్పత్రి క్యాథ్ ల్యాబ్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. పి ఎల్ ఎన్ కపర్ది మాట్లాడుతూ, "రెసిస్టెంట్ హైపర్ టెన్షన్" నిర్వహణలో మూత్రపిండ నిర్మూలన ప్రక్రియ ప్రభావాన్ని ఈ కేసు ఉదాహరణగా చూపుతుందన్నారు. తీవ్రమైన హైపర్టెన్సివ్ అనారోగ్యంతో బాధపడుతున్న రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఈ విధానం యొక్క సామర్థ్యం వెల్లడవుతుందని చెప్పారు. కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్ మాట్లాడుతూ, రోగి సంరక్షణ, వైద్య శ్రేష్టతకు కేర్ కట్టుబడి ఉందన్నారు. వినూత్న వైద్య చికిత్సలను అవలంబించడంలో తమ నిబద్ధతకు ఈ కేసు ఒక ఉదాహరణ అన్నారు. అత్యంత సవాలుతో కూడిన ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడంలో కేర్ ఆస్పత్రి అంకిత భావాన్ని కలిగి ఉంటుందని తెలిపారు.


# స్వయం ఉపాధి వర్గం ద్వారా టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోళ్లలో 50 శాతం పెరుగుదల

## - పాలసీబజార్‌లో టర్మ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్న వారిలో యాభై శాతం స్వయం ఉపాధి పొందుతున్న వారేనని పాలసీబజార్‌లో టర్మ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్ తెలిపారు. ఇప్పుడు 70 శాతం అమ్మకాలు స్వయం ఉపాధి వ్యక్తులకు అనుకూలంగా రూపొందించిన ప్లాన్ల నుంచే వస్తున్నాయన్నారు. ఎటువంటి ఆదాయ పత్రాలు అవసరం లేకుండా ప్రత్యేక టర్మ్ ప్లాన్ల ద్వారా ఈ వృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న వారికి ప్రత్యేకమైన టర్మ్ బీమా ప్లాన్లు మరింత విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులలో టర్మ్ ఇన్సూరెన్స్ గణనీయంగా పెరగడం అనేది పెరుగుతున్న ఆర్థిక అవగాహనకు స్పష్టమైన సూచిక అన్నారు. అందుబాటులో ఉన్న ప్రత్యేక ప్లాన్‌లతో వ్యాపార యజమానులు, ఫ్రీలాన్సర్‌లు తమ కుటుంబాలను రక్షించుకోవడం, ఆర్థిక భవిష్యత్తును భద్రపరచడం గతంలో కంటే సులభం అన్నారు. వ్యక్తులు, వ్యాపార యజమానుల ఆర్థిక స్థిరత్వాన్ని అంచనా వేయడానికి అనేక డిజిటల్ మెట్రిక్‌లు ఇప్పుడు ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. సంప్రదాయ ఆదాయ రుజువులు పొందడం కష్టంగా ఉన్నప్పుడు.. ఒక ముఖ్యమైన మెట్రిక్ అనేది వ్యక్తి క్రెడిట్ యోగ్యత, క్రెడిట్ లేదా లోన్ చరిత్ర ద్వారా మూల్యాంకనం చేయబడుతుందని పేర్కొన్నారు. అదనంగా వాహనం ఇన్సూర్డ్ డిక్లేర్డ్ వాల్యూ (ఐడీవీ) వంటి ప్రూఫ్‌లను ఉపయోగించవచ్చన్నారు. కొన్ని సందర్భాల్లో, వ్యాపార విలువను నిర్ణయించడానికి బీమా సంస్థలు జీఎస్టీ డేటాబేస్‌ను కూడా సూచిస్తాయన్నారు. మ్యాక్స్ లైఫ్, టాటా ఏఐఏ, హెడీఎఫ్సీ లైఫ్, బజాజ్ అలయన్జ్ వంటి ప్రముఖ బీమా సంస్థలు ఈ పెరుగుతున్న జనాభా నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ఆఫర్లను ఇస్తున్నాయని తెలిపారు. స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు తమ వార్షిక ఆదాయానికి 10 రెట్లు సమానమైన జీవిత బీమా కవరేజీని అందిస్తున్నారని పేర్కొన్నారు. ఉదాహరణకు, రూ. 3 నుంచి 5 లక్షలు సంపాదించే వారు రూ. 39 లక్షల కవరేజీని ఎంచుకుంటారన్నారు. అయితే, అధిక ఆదాయాన్ని ఆర్జించే వారు (10 లక్షల కంటే ఎక్కువ) సగటున రూ.1 కోటి పాలసీలను ఎంచుకుంటారని తెలిపారు. స్వయం ఉపాధి పొందిన టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలుదారులలో 74 శాతం మంది 27 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉన్న వారన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక అక్షరాస్యత వనరులతో వారికున్న పరిచయం టర్మ్ ఇన్సూరెన్స్ మార్కెట్‌లో అధిక స్వీకరణకు దోహదపడిందని తెలిపారు. పాలసీదారులలో స్వయం ఉపాధి పొందిన పురుషులు 84 శాతం మంది ఉన్నారన్నారు. అయితే, స్త్రీల భాగస్వామ్యం కూడా పెరుగుతుందన్నారు. వ్యాపార ప్రపంచంలో మహిళలు ఎక్కువగా ప్రవేశించడంతో.. రాబోయే సంవత్సరాల్లో టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోళ్లలో వారి ప్రాతినిధ్యం పెరుగుతుందని అంచనా ఉందన్నారు.


# ఈ ఎన్ టిలో అత్యాధునిక పురోగతిపై సౌత్ జోన్ ఈ ఎన్ టి సర్జన్స్ కాన్ఫరెన్స్ - దీన్ దయాల్..

## ఓటో లరింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా టీజీ సౌత్ కాన్ఫరెన్స్ నిర్వాహక చైర్మన్




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఈఎన్టీలో అధునాతన పురోగతులపై సౌత్ జోన్ ఈ ఎన్ టి సర్జన్స్ కాన్ఫరెన్స్ను ఈ నెల 18 నుండి షామీర్పేటలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఓటొలారింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా టీజీ సౌత్ కాన్ఫరెన్స్ నిర్వాహక చైర్మన్ డాక్టర్ ధీన్ దయాల్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుండి 1000 మంది ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ కాన్ఫరెన్స్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కేరళ కర్ణాటక తదితర దక్షిణాది రాష్ట్రాల నుండి ఈ ఎన్ టి వైద్య నిపుణులు వైద్య విజ్ఞాన శాస్త్రంలో అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. నైపుణ్యాన్ని పెంపొందించుకొని తాజా పురోగతులపై అవగాహన పెంపొందేలా చర్చ కార్యక్రమాలతో పాటు వర్క్ షాప్ లో ఉపన్యాసాలు శిక్షణ ఉంటుందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్సలు సాంకేతిక ఆవిష్కరణలపై చర్చ జరుగుతుందని తెలిపారు. కంటి ద్వారా నిర్వహించిన మెదడు శాస్త్ర చికిత్స విజయవంతమైన నేపథ్యంలో ఆ పద్ధతి పై అవగాహన పెంపొందించడంతోపాటు చెవి ముక్కు గొంతు సర్జరీల విషయంలో అనేక నూతన పద్ధతులను అవలంబించే అంశంపై కూడా చర్చించనున్నట్లు తెలిపారు. రోబోటిక్ సర్జరీ లతో పాటు కృత్రిమ మేధస్సు కూడా గణనీయంగా పురోగతిని సాధిస్తున్న నేపథ్యంలో ఈఎన్టీ రుగ్మతల చికిత్సకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని కూడా అమల్లోకి తీస్తామని అన్నారు.

# ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎస్సీ హాస్టల్స్ కన్వీనర్‌గా నియమితులైన నేరిడి మల్లేష్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన నేరెడి మల్లేష్ ను ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎస్సీ హాస్టల్స్ కన్వీనర్ గా నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో షెడ్యూలు కులాల విద్యార్థులు హాస్టల్స్ లలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటిపై ఉద్యమాలు చేపట్టి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. మల్లేష్ బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు కట్టుబడిన నాయకుడని తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నేతగా డివిజన్లో గుర్తింపు పొందాడని కొనియాడారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు కార్తి కిరణ్, అరవింద్ ,నవీన్ ,రాందాస్, సుభాష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కష్టపడతానని మల్లేష్ స్పష్టం చేశారు.



పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ ఆరెకపూడి గాంధీ జన్మదినం పురస్కరించుకుని వారి నివాసంలో మహిళ సోదరి మణులు, మహిళ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## దాహన సంస్కారాలకు కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంనికి చెందిన జనంపల్లి తప్పేట జివయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆయన సూచన మేరకు పట్టణ కాంగ్రెస్ నాయకులు మృతుడి దహన సంస్కారాల నిమిత్తం కుటుంబానికి ఐదు వెలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మృతుడికి పూలమల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. పరామర్శించిన వారిలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగ ప్రశాంత్, వనపర్తి జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యదర్శిలు ఎన్.జే బోయజ్, పాపయ్యగారి కృష్ణారెడ్డి, కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జే.యం మీషేక్, కొమ్ము క్రాంతికుమార్, భాస్కర్, సుభాష్, ఇజ్రాయెల్, బాబు , మన్యం, అబ్బులు, పెద్ద రఘు ,నవీన్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మేఘున్న అభయస్తం భరోసా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని మెట్టుపల్లి 6 వ వార్డు లో మరణించిన రంగం సువర్ణ కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో మెట్టుపల్లి 6 వ వార్డుకు చెందిన రంగం సువర్ణ బుధవారం మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కాంగ్రెస్ నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, గట్టన్న, బాలస్వామి, రంగం మన్యం, నరసింహ, రమేష్, గోకం బాలరాజ్, బలరాం, చిన్న కృష్ణ అద్దాల బాలయ్య, రంగం చంద్రయ్య, సౌమ్య నాయక్, రవీంద్ర నాయక్, రంగం కిరాణం షాప్ రాములు ఎం అంజి చింతకాయల శ్రీహరి అందరూ కలిసి మరణించిన రంగం సువర్ణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందం తరఫున ఈరోజు పీర్లగుట్టలోని డబల్ బెడ్ రూమ్ కాలనీలో సీజనల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రత దోమలు ఈగల పట్ల జాగ్రత్తలు పలు అంశాల పైన ప్రజలకు తమ యొక్క ఆటపాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో టీం లీడర్ గుడిసె శివలింగం జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డప్పు స్వామి. కాలనీవాసులు అయిన వజ్రాల రమేష్, కథల్ , కళాకారులు సువర్ణ, రాధా, డప్పు నరసింహ,%ం% శ్రీనివాసులు, డి కృష్ణయ్య, బోనాసిరాజు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మేఘున్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గంలో చిమనగుంటపల్లి గ్రామంలో మరణించిన కావలి వెంకటయ్య కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన కావలి వెంకటయ్య ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు పాణిగంటి రాము, విజయ్ కాంత్, గణేష్, నరేందర్ రెడ్డి, తామస్ గ్రామస్తులు అందరూ కలిసి మరణించిన కావలి వెంకటయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలి - సాతర్ల అర్జున్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు. విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు. ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు.

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి....

### - బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఫీజు రియంబర్స్మెంట్, బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థని నిర్వీర్యం చేసే పనిలో రేవంత్ సర్కారు ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దే విద్యా శాఖను పెట్టుకుని రాష్ట్రంలో ఐదు వేలకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినప్పటికీ ఒక రూపాయి కూడా విద్య వ్యవస్థ కోసం, ఫీజు రియంబర్స్మెంట్ కోసం కేటాయించకపోవడం విడ్డూరమని గణేష్ ఆరోపించారు, సమీకృత గురుకులాల పేరుతో, ఇంటిగ్రేటెడ్ విద్య అని చెప్పి గురుకుల వ్యవస్థని నిర్వీర్యం చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం చేస్తుందన్నారు, భారత రాష్ట్ర సమితి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాఠశాలల మౌలిక వసతుల కొరకు మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని చేపడితే వాటికి నిధుల కేటాయింపులో అలసత్వం వహిస్తూ, ప్రభుత్వ బడి వ్యవస్థని నీరుగార్చే ప్రయత్నం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు, ఈ సమావేశంలో నాయకులు వట్టేపు కిషోర్, తాళ్ల సురేష్ గౌడ్, పాండు ,వట్టెపు గణేష్ ,అల్లుడు కృష్ణ తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో చట్టాలపై అవగాహన ..డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య




**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిబా పూలే, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల, నాగవరం గ్రామం లో వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య వినియోగదారుల చట్టం గురించి మాట్లాడుతూ సరుకులు కొనే ముందు వాటి పైన ధరను ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించాలని ఎవరైనా అలానే అమ్మిన అధిక రేట్లకు అమ్మిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం మోటార్ వెహికల్స్ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగలేడు డిఫెన్స్ కౌన్సిల్ ఎం శ్రీదేవి, ఎం లక్ష్మి వై శోభారాణి కళాశాల ప్రిన్సిపల్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియామక పత్రాలను అందజేసిన కలెక్టర్




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో డి.ఎస్.సి-2024 ద్వారా కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ అనంతరం నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అందజేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు డి.ఎస్.సి-2024లో కొత్తగా నియమితులైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలకు నియామక పత్రాలు కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియమితులైన ఉపాధ్యాయులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెడ్పి సిఈఓ కాంతమ్మ ,విద్యా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456